
ఏపి వీక్లీ
apweekly.com
ప్రవాసాంధ్ర

# భారత-అమెరికా అణుఒప్పందం కీలకం




సెనేటర్ జాన్‌కార్నిన్‌తో తోటకూర ప్రసాద్

టెక్సాస్: భారత-అమెరికా అణుఒప్పందానికి సంపూర్ణమద్దతు తెలిపిన అమెరికా కాంగ్రెస్ సభ్యులకు టెక్సాస్ స్టేట్ కోఆర్డినేటర్ ఆఫ్ ది ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్(ఐఎఎఫ్‌సి) తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జూలై 27న ప్రజాప్రతినిధుల సభలో 359-68 ఓట్ల తేడాతో ఈ ఒప్పందం ఆమోదం పొందింది. సెప్టెంబరులో సెనె

ట్‌లో కూడా ఆమోదం పొందాల్సి ఉంటుంది. 'సెనేట్ ఇండియా కాకస్' వ్యవస్థాపకుడు, అమెరికా సెనేటర్ జాన్ కార్నిన్, ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన 'ఐఎఫ్‌సి' 10వ వార్షిక లెజిస్లేటివ్ సెనేట్ లంచ్‌కు హాజరై ముఖ్యోపన్యాసం చేశారు.

కార్నిన్‌ను ప్రసాద్ తోటకూర సభకు పరిచయం చేశారు. కార్నిన్ భారత్‌ను సందర్శించి అక్కడి ప్రజాస్వామ్య సూత్రాలతో స్ఫూర్తి పొందారని, ఆయన గొప్ప దార్శనికుడని, మొదటి సారిగా 'ఐఎఫ్‌సి' సంస్థ సహఅధ్యక్షుడిగా చరిత్ర సృష్టించారని, భారత్‌కు ఇతర సెనె టర్ల మద్దతు కూడగట్టేందుకు గట్టి కృషి చేశారని, ఇండియన్ అమెరికన్లకు గొప్ప స్నేహితుడని ప్రసాద్ తన స్వాగతోపన్యాసంలో వివరించారు.

భారత-అమెరికా అణుసహకారానికి సంబంధించిన చట్టం బాగున్నట్లు అనిపిస్తుందని సెనేటర్ కార్నిన్ అన్నారు. సెనేట్‌లో పనులు చాలా మెల్లగా జరుగుతాయని ఆయన చెప్పారు. కాలానుసారం లభ్యమైన వాటిని సాకారం చేయటమే ఆ పనుల లక్ష్యమని ఆయన చెప్పారు. అయితే పనులు చాలా చక్కగా జరుగుతున్నాయని తాను భావిస్తున్నానన్నారు. ఈ ఒప్పందానికి ఇరు పక్షాల మద్దతు లభిస్తోంద ని, ఇది సఫలం కావటానికి మంచి సంకేతమని అన్నారు.

ఇది సామూహిక యత్నమని అందరు ఇండియన్ అమెరికన్స్‌కు చాలా ముఖ్యమని భారత అమెరికా సంబంధాలు గట్టిపడాలని వారు కోరుకుంటున్నారని ప్రసాద్ చెప్పారు. అమెరికా ప్రజాప్రతినిధుల సభలో ఇది ఆమోదం పొందటం అందరికీ సంతోషకారణమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రవాసభారతీయులు అమెరికా సెనేటర్లను కలుసుకుని ఈ ఒప్పందం ఎంత ముఖ్యమైందో తెలియజెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఈ ఒప్పందం సాకారం కావాలంటే ఇంకా కొన్ని పనులు జరగాల్సి ఉంది. సెనేట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది.భారత అమెరికా ఒప్పందం సాంకేతిక వివరాలు పూర్తయిన తరువాత మరో పర్యాయం

ప్రజాప్రతినిధులసభ, సెనేట్ మళ్లీ ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థతో కూడా భారత్ చర్చలు పూర్తి చేయ వాల్సి ఉంటుంది. భారత్‌కు అణు పరిజ్ఞానాన్ని బదలీ చేసేందుకు వీలుగా 45 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్న న్యూక్లియర్ సరఫరాదారుల గ్రూప్ తమ నింబంధనలు సడలించాల్సి ఉంటుంది.

కాగా భారత్ మాత్రం తన అణు వ్యవస్థలను అంతర్జాతీయ తనిఖీకి అనుమతించాల్సి ఉంటుంది. భవిష్యత్తులో అణుపరీక్షలు నిర్వహించరాదు. అణుఎగుమతులు నిరోధించటంలో అమెరికాతోను ఇతర దేశాలతోను సహకరించాల్సి ఉంటుంది.